




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
అక్టోబరు 2, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# దసరా తరువాత బిసి గర్జన



హైదరాబాద్ : బిసి రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ చేసిన కృషి, పడిన తపన గురించి బిసిలకు వివరించేందుకు దసరా పండుగ త ర్వాత 'బిసి గర్జన' పేరిట భారీ బహిరంగ సభ ని ర్వహించాలని సిఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. బుధవారం ఉదయం సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మ హేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామితో సమావేశమయ్యా రు. స్థానిక ఎన్నికల్లో వంద శాతం స్థానాలను కై వసం చేసుకోవాలని మంత్రులకు, పార్టీ నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి దిశా నిర్దేశం చేశారు. జెడ్‌పిటిసి అభ్యర్థుల జాబితాను ఈ నెల ఏడవ తేదీన ప్రకటించే విధంగా కార్యాచరణను రూపొందించుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు, అభ్యర్థుల ఎంపికపై చర్చించారు. బిసి రిజర్వేషన్లపై కోర్టులో దాఖలైన కేసు, ఈ నెల ఎనిమిదిన విచారణ, ఈ కేసులో పార్టీ బిసి నేతలతో ఇం ప్లీడ్ పిటిషన్ దాఖలు చేయించడం, జడ్‌పిటిసి పదవులకు పోటీ చేయాలనుకుంటున్న ఆశావాహులతో జాబితా సిద్ధం చేసుకోవడం ముఖ్యంగా బిసిల కోసం తాము పడిన కష్టాన్ని, తీసుకున్న చర్యల గురించి బిసిల్లోకి మరింతగా తీసుకెళ్ళాల్సిన అంశంపైనా వారు చర్చించారు. బిసిల సంక్షేమం, అభివృద్ధితో పాటు వారు రాజకీయంగా పైకి ఎదగాలన్న లక్షంతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఇందులో భాగంగా బీసీ గర్జన పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించాలని కూడా ఈ సందర్భంగా

(మిగతా 2వ పేజీలో)




# ఇచ్చంపల్లికి షరతులతో ఓకే

ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశంలో తెలంగాణ స్పష్టీకరణ

రాష్ట్ర పెండింగ్ ప్రాజెక్టులకు సత్వరమే అనుమతులు మంజూరు చేయాలి

152.17 టీఎంసీల మేర రాష్ట్ర అవసరాలకు రక్షణ కల్పించాలి



## మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కన్నుమూత

## త్వరలో ట్రంప్, మోదీ భేటీ

26, 27వ తేదీల్లో మలేసియాలో ఆసియాన్ శిఖరాగ్రం

కౌలాలంపూర్‌లో నేతల భేటీకి అవకాశం





## దేశ నిర్మాణమే సంఘ్ ధ్యేయం

సవాళ్లను తట్టుకొని స్థిరంగా నిలిచింది.. భిన్నత్వంలో ఏకత్వమే మనదేశ ఆత్మ

ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి



## పేదవాళ్ల కోసం అన్న క్యాంటీన్లు ఇంకా పెంచుతాం: సిఎం చంద్రబాబు నాయుడు

అమరావతి అక్టోబర్ 1 : పేదవాళ్ల కోసం అన్న క్యాంటీన్లు ఇంకా పెంచుతామని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. విశాఖ ఐటి హబ్ గా మారబోతుందని అన్నారు. విజయనగరం జిల్లా దత్తి గ్రామంలో సామాజిక పింఛన్ల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పేదల సేవలో ప్రజావేదిక సభలో సిఎం మాట్లాడుతూ.. ఉత్తరాంధ్రలో రూ. 2 వేల కోట్లు ఖర్చుపెట్టి వందశాతం అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నామని, విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడామని రూ.11,400 కోట్లు ఇప్పించామని తెలియజేశారు. ప్రపంచస్థాయి కంపెనీలు విశాఖకు తరలివస్తాయని, 10, 579 మందికి వితంతు పింఛన్లు ఇచ్చామని చెప్పారు. ప్రతి నెలా ఒకటినే పింఛన్ల పండుగ చేసుకుంటున్నామని, ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని ఆనందాన్ని వ్యక్తం చేశారు. 63 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని అన్నారు. %ూశ్రీంశీ =ముం% – తొలి టెస్ట్‌కి బుమ్రా దూరం? గిల్ ఏమన్నాడంటే.. ఈ 16 నెలల్లో పేదలకు రూ. 48,019 కోట్లు ఇచ్చామని చెప్పారు. గతంలో ఒక నెల తీసుకోకపోతే ఇచ్చేవాళ్లు కాదని.. ఇప్పుడు తర్వాత నెలలో కూడా తీసుకోవచ్చునని తెలిపారు. పింఛన్ల పంపిణీ సమయంలో ఎక్కడ ఉంటే అక్కడ తీసుకునే అవకాశం ఇస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందిస్తున్నామని చెప్పారు. పింఛన్ సొమ్మును పది రెట్లు పెంచిన ఘనత టిడిపిది అని కొనియాడారు. మహిళలను అన్ని రంగాల్లో పైకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని, సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేశామని చంద్రబాబు పేర్కొన్నారు. ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నామని, మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని అన్నారు. ప్రతినె లా ఒక గ్రామానికి నేరుగా వచ్చి తానే పర్యవేక్షిస్తున్నానని, 2 కోట్ల 66 లక్షల గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని, రూ. 1,718 కోట్లు ఖర్చు పెట్టామని చెప్పారు. ఆడబిడ్డల కోసం ఆగష్టు 15న స్త్రీశక్తి పథకం తీసుకొచ్చామని, ఒకప్పుడు పది లక్షల మందే బస్సులు ఎక్కేవారని.. ఇప్పుడు డబుల్ అయిందని ప్రశంసించారు. ఆడబిడ్డలు ఆర్థికంగా ఎదగాలన్నదే తమ ఉద్దేశం అని చంద్రబాబు స్పష్టం చేశారు



మా పాఠకులకు, శ్రేయోభిలాషులకు

**విజయదశమి శుభాకాంక్షలు**

దసరా సందర్భంగా 2-10-2025
గురువారం సెలవు. కావున
శుక్రవారం సంచిక వెలువబడదు. పునర్దర్శనం శనివారం

# దూసుకొస్తున్న వాయుగుండం

### నాన్‌స్టాప్ వానలే వానలు.

హైదరాబాద్,అక్టోబరు 1 బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడింది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ మరో అలర్ట్ జారీ చేసింది. పశ్చిమమధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడినట్లు పేర్కొంది. ఉత్తర–వాయువ్య దిశగా కదులుతూ తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ప్రస్తుతానికి విశాఖపట్నంకి 400 కి.మీ., గోపాల్‌పూర్ (ఒడిశా)కి 420 కి.మీ పారాదీప్ (ఒడిశా)కి 500 కిమీ దూరంలో కేంద్రీకృతం అయిందని పేర్కొంది. వాయుగుండం మరింత బలపడి.. శుక్రవారం తెల్లవారుజామున గోపాల్‌పూర్–పారాదీప్ మధ్య తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. కాగా.. వాయుగుండం నేపథ్యంతో వాతావరణ శాఖ ఆంధ్రప్రదేశ్ కు వారం రోజుల పాటు వర్ష సూచన చేసింది.. కోస్తాంధ్రకు భారీ వర్ష సూచన చేయడంతోపాటు.. తీరం వెంబడి బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని.. అప్రమత్తంగా ఉండాలని సూచించింది.వాయుగుండం ప్రభావంతో గురువారం ఉత్తరాంధ్రలో కొన్నిచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని అలర్ట్ జారీ చేసింది. దక్షిణకోస్తాలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని.. విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.మరోవైపు తెలంగాణలోనూ మూడు,



నాలుగు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు, భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.. గురువారం, శుక్రవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అలర్ట్ జారీ చేసింది.



## శిల్పారామం లో బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలు ....

మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో

నవరాత్రి, బతుకమ్మ మరియు దసరా సెలెబ్రేషన్స్ అండ్ సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహిస్తున్నారు. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మ ను పేర్చి సద్దుల బతుకమ్మ ను నిర్వహించుకున్నారు. శిల్పారామం మరియు సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నాగపూర్ వారి సంయుక్త నిర్వహణలో "లోక్ కళా యాత్ర" జానపద నృత్యోత్సవం ఎంతగానో అలరించింది. తెలంగాణ కోలాటం, మధ్య ప్రదేశ్ జానపద నృత్యం గుడుంబాజా , చత్తీస్గర్ద్ జానపద నృత్యం కామరా నృత్యం, చత్తీస్గర్ద్ గెడి నృత్యం, మహారాష్ట్ర సొంగి ముఖవాటే మాస్క్ డాన్స్ నృత్య లు ఎంతగానో అలరించాయి. శ్రీమతి అపర్ణ ధూళిపాళ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో జయము జయము, కులుకాగా నడవరో,జయ జయ దుర్గే , అలరులు కురియగా , మహేశ్వరి మహాకాళి అంశాలను ఆరుషి, యామిని, సురభి లు ప్రదర్శించి మెప్పించారు.

## విద్యుత్ షాక్ తో మేక మృతి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 1:

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మహితాపూర్ గ్రామానికి చెందిన గంగుల మల్లయ్య వద్ద ఉన్న సుడి మేక శనివారం మధ్యాహ్నం 1.10 నిమిషాలకి విద్యుత్ తీగలకు తగిలి షాక్ కు గురై మృతి చెందింది. ఈ ఘటనతో కుటుంబానికి రూ.20 వేల నష్టం వాటిల్లింది. ఈ సందర్భంగా గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు.



## రాయికల్ లో వైభవంగా చండీయాగం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 1:

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని శ్రీ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా నిర్వహించిన చండీయాగం భక్తుల్ని ఆకట్టుకుంది. ఉదయం నుండి ప్రారంభమైన యాగ కార్యక్రమాలు మధ్యాహ్నం వరకు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. వేదపండితుడి మంత్రోచ్చారణల నడుమ జరిగిన యాగంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులందరికీ యాగ దర్శనం కనుల విందుగా నిలిచింది. సమితి సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు ప్రసాదాలను అందజేశారు.



## కిష్టంపేట లో దుర్గాదేవికి ఘనంగా దీపారాధన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 1

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లోదుర్గాదేవి శరన్నవరాత్రుల సందర్భంగా భవాని సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మంగళవారం దుర్గాష్టమి రోజున దుర్గాదేవి ఆలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో దుర్గాదేవిని పూజించి, ఘనంగా దీపారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## దసరా శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ మాదాపూర్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్.

మాదాపూర్ వార్త మిర్రర్ : దసరా పండుగ సందర్భంగా మాదాపూర్ ఇన్స్పెక్టర్ కృష్ణమోహన్ ను బుధవారం బీ ఆర్ ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్. కలిసి ,శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భిక్షపతి ముదిరాజ్, కృష్ణ,లక్ష్మణ్, వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక భవద్గీత గ్రంథం పాఠ్యపుస్తకాల పంపిణీ

### గీత సారాంశాన్ని ప్రతి ఒక్కరూ నేర్చుకుని సన్మార్గంలో పయనించాలి ఎసురమోని సత్యనారాయణ సాగర్





వీర పట్నం వార్త మిర్రర్ ప్రతినిధి

ఇబ్రహీంపట్నం ఈశ్వర్ ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో భక్తులకు హిందూ ఆధ్యాత్మిక భవద్గీత గ్రంథం పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసిన సూరామోని బాబు సాగర్ కుటుంబ సభ్యులు, మరియు ఆలయ కమిటీ సభ్యులు సూరంపల్లి కాళిదాసు సాగర్, తాళ్ల వెంకటేష్ గౌడ్, సూరంపల్లి హరిదాస్ సాగర్, భద్రప్ప, బీజేవైఎం జిల్లా నాయకులు రూపక్ సాగర్ తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా సురమోని సత్యనారాయణ సాగర్ మాట్లాడుతూ భగవద్గీత ప్రతి హిందువు ఇంట్లో ఈ గ్రంథం ఉండాలనే ఉద్దేశంతో, గీత సారాంశాన్ని ప్రతి ఒక్కరు నేర్చుకొని సన్మార్గంలో పయనించాలని భగవద్గీత పాఠ్యగ్రంథం పంపిణీ కార్యక్రమాన్ని చేయడం జరుగుతుందని అన్నారు, ఇంకా కూడా భగవద్గీత పాఠ్యగ్రంథం ఎవరికైనా అవసరం ఉన్న పంపిణీ చేస్తామని తెలిపారు. గీతా సారాంశాన్ని విశ్వవ్యాప్తం చేయాలని సదుద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు.

## వాసవి మాతని దర్శించుకున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.



కల్వకుర్తి అక్టోబర్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి 10వ బుధవారం ఉత్సవాలలో మహిషాసుర మర్ధిని దేవి రూపంగా కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని కోరారు.ఈ సందర్భంగా కన్యకాపరమేశ్వరి దేవి ఆలయ కమిటీ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలుపుతూ,శాలువ%ు%మెమెంటో తో సత్కరించడం జరిగింది.అలాగే మండలంలోని లింగాసానిపల్లి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరై గ్రామంలో కొలువుదీరిన దుర్గాదేవి అమ్మవార్లను దర్శించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలోశ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు, అధ్యక్షులు గాంధె రవికుమార్, ప్రధాన కార్యదర్శి, గుండ్ల రేవంత్, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారులు పోలగిరి బాబు సంబు తరుణ్ వాస శేఖర్,ముత్యాలు, ప్రవీణ్, దుగ్గి వెంకటేష్,శ్రీధర్, వెంకటేష్,శ్రీనివాసులు, కాల్వ రమేష్,జూలూరి రమేష్, తిరుపతయ్య అలాగే లింగసానిపల్లి ఉత్సవ కమిటీ సభ్యులు కిరణ్ కుమార్,శేఖర్ రెడ్డి నాగరాజు,శ్రీనివాస్ చారి, వినోద్ రెడ్డి,సత్యం,బాలయ్య, గణేష్, రాజు గౌడ్, రాఘవేందర్, కుర్మయ్య, లింగారెడ్డి పాల్గొన్నారు.

## చందానగర్ పీ.జే.ఆర్ స్టేడియంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీమతి వి. పూజిత జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో, శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ సమన్వయంతో తెలంగాణ సంప్రదాయ బతుకమ్మ పండుగ ను ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలు మంగళవారం రోజు (30 సెప్టెంబర్ 2025) సాయంత్రం చందానగర్ పీ.జే.ఆర్ స్టేడియంలో వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి పరిధి మహిళలు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై బతుకమ్మలను అలంకరించి, పాటలు పాడుతూ సాంప్రదాయబద్ధంగా పాల్గొన్నారు.ఈ సందర్భంలో శ్రీమతి పూజిత జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక స్థానం ఉందని, ఇది స్త్రీ శక్తికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఫిషర్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, సోషల్ మీడియా చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి, ఆర్య వైశ్య చైర్మన్ కాల్వ సుజాత, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్, మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొని ప్రజలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సమిష్టిగా బతుకమ్మ నిమజ్జనం చేసి, ఈ వేడుకలు ఆనందోత్సాహాలతో ముగిశాయి.

## పలు కాలనీలలో వెలసిన దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న..ఏలిమేటి అమరేందర్ రెడ్డి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 : దసరా దుర్గా అమ్మవారి నవరాత్రుల సందర్భంగా మల్లాపూర్ లో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు పిసిసి కార్యదర్శి ఏలిమేటి అమరేందర్ రెడ్డి అనంతరం పలు మండపాల్లో వెలసిన అమ్మవారిని దర్శనం చేసుకున్నారుబాలాపూర్ లోని దుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసినారుబడంగపేట్ లోని బాలాజీ నగర్ 31 వార్డు కుమ్మరివాడ లో దుర్గా అమ్మవారిని దర్శించుకున్నారు సాయి నగర్ ఫేస్ 2 టు రేణుక ఎల్లమ్మ దుర్గామాత అసోసియేషన్ కమ్యూనిటీ అమ్మవారిని కూడా దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొర్ర జగన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పో రెడ్డి వెంకట్ రెడ్డి , వరికుప్పల వెంకటేష్, వంగేటి మధుసూదన్ రెడ్డి, గిరి నాయక్, సురేష్, వరికుప్పల టిల్లు అచన శ్రీనివాస్ క్యారగారి శివ, క్యారగారి శ్రీధర్, మహేష్ సరికొండ రాజ్ కుమార్, ప్రశాంత్ కుమార్ శ్రీనివాస్, బాబు, రాజేష్, నల్లపూసల శ్రీనివాస్ ఎస్ సి సెల్ స్టేట్ ప్రెసిడెంట్ జంగయ్య, భాను ప్రసాద్, రాజేష్ ఠాకూర్ , చందర్, రాజు, ఉమాజీ, మనోహర్, రాఘవేందర్, మనీష్, మహేందర్ ,ప్రశాంత్ గౌడ్ ,వేణు, ప్రవీణ్ భానుచందర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## కమల నగర్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



ఎల్బీనగర్, 1 అక్టోబర్: కమలానగర్ కాలనీ మహిళ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. కమలానగర్ కమ్యూనిటీ హాల్లో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా ముగిశాయి. కమలానగర్ మహిళా సంక్షేమ సంఘం నేతృత్వంలో జరిగిన వేడుకలలో మహిళలు అధిక సంఖ్యలో హాజరై సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మను ఆడి పాడారు.ఈ కార్యక్రమాన్ని మహిళా సంఘం అధ్యక్షురాలు మోతే పూలమ్మ వారి కార్యవర్గ సభ్యులు, కమలానగర్ నివాసుల సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు, మరియు వయోవృద్ధుల సంక్షేమ సంఘం సభ్యులు విజయవంతం చేయడంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ ఆట పాటలపోటీలలో గెలుపొందిన మహిళలకు నిర్వాహకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. స్థానికుల ఉత్సాహం సహకారంతోనే మన సాంప్రదాయ ఉత్సవాలు మరింత శోభాయమానంగా జరుగుతున్నాయని నిర్వాహక సంఘాల సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ ప్రజలకు కమలానగర్ మహిళా సంక్షేమ సంఘం, నివాసుల సంక్షేమ సంఘం, వయోవృద్ధుల సంక్షేమ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి.

– బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



కల్వకుర్తి అక్టోబర్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండల అధ్యక్షులు కే. రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎలక్షన్ సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎలక్షన్లలో ఎంపీటీసీ,జెడ్పిటిసి, సర్పంచ్ ఎలక్షన్లలో బీజేపీ పార్టీకి సంబంధించిన అభ్యర్థులందరూ గెలవాలని దానికి అనుగుణంగా కార్యాచరణ సిద్ధం చేసుకుని దసరా పండుగ తర్వాత ప్రతి గడపకు బిజెపి అనే నినాదంతో ముందు తీసుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి పరుశురాం, బ్రహ్మాచారి,మాజీ అధ్యక్షులు ఆంజనేయులు,కార్యకర్తలు నాయ కులు పాల్గొన్నారు.




## డిప్యూటీ కమిషనర్ శశిరేఖ కు దసరా శుభాకాంక్షలు....

మాదాపూర్ వార్త మిర్రర్ : దసరా పండుగ సందర్భంగా బుధవారం నాడు సర్కిల్ 21 డిప్యూటీ కమిషనర్ శశిరేఖ కు దసరా శుభాకాంక్షలు తెలిపిన బీ ఆర్ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడుశ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో బిక్షపతి ముదిరాజ్, లక్ష్మణ్,పాల్గొన్నారు.




## హనుమాన్ దేవాలయానికి పల్లకి విరాళం

### జీవనరెడ్డి చేతులమీదుగా ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 1

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఎంబారి వెంకటేష్ హనుమాన్ దేవాలయానికి నూతన పల్లకీని సమర్పించారు. దేవి నవరాత్రి ఉత్సవాల భాగంగా అల్లీపూర్ లోని హనుమాన్ దేవాలయం లోని దుర్గాదేవి అమ్మవారిని మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి దర్శించుకున్నారు, అనంతరం ఎంబారి వెంకటేష్ చేయించిన పల్లకీని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు, స్థానిక, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి లక్ష్మారెడ్డి తల్లి మృతి పై కేటీఆర్ సంతాపం.

కల్వకుర్తి అక్టోబర్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి:–బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి మాతృమూర్తి చర్లకోల లక్ష్మమ్మ మరణించడం పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు.కేటీఆర్ లక్ష్మారెడ్డికి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ లక్ష్మమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.

## ఎస్సైని కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన రిపోర్టర్లు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 1

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన జ్ఞాన వార్త రిపోర్టర్ అనుమల్ల రాజ్ కుమార్, సింగరావుపేట్ గ్రామానికి చెందిన అక్షర రేఖ రిపోర్టర్ మానేరు సురేష్ ఇద్దరు కలిసి రాయికల్ పోలీస్ స్టేషన్లో ఎస్సై సుధీర్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి ముందస్తుగా విజయదశమి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై సుధీర్ రావు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన రోజు సందర్భంగా విజయదశమి జరుపుకుంటారని మాట్లాడడం జరిగింది. అలాగే శాంతి భద్రతల పరిరక్షణ చర్యలు తీసుకుంటామని, ఎవరైనా అ సాంఘిక కార్యకలాపాలు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.



## రాయికల్ లో ఘనంగా సద్దుల బతుకమ్మ నిమజ్జనం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 1

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లో సద్దుల బతుకమ్మ నిమజ్జనం ఉత్సాహంగా, సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. మహిళలు వర్ణరంజిత పూలతో అలంకరించిన బతుకమ్మలను శ్రద్ధగా పేర్చి, సంప్రదాయ పాటలు ఆడి, పాడుతూ చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, పసిపిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఉత్సవ వాతావరణంలో తరిసి ఆనందించారు. ప్రకృతి తల్లికి కృతజ్ఞతలు తెలిపే బతుకమ్మ పండుగను ఘనంగా జరిపారు. పాల్గొన్న మహిళలు బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని, ప్రతి సంవత్సరం ఇలాగే జరుపుకోవడం ఆనందకరమని తెలిపారు.

# వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

### శ్రీ ఉప్పుతల్ల రమేష్ అనంతగిరి జిల్లా ప్రవరక్





శంకర్ పల్లి వార్త మిర్రర్: వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని శ్రీ ఉప్పుతల్ల రమేష్ (అనంతగిరి జిల్లా ప్రవరక్) పేర్కొన్నారు ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ మహాలింగపురం శివాజీ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మహాలింగాపురంలో ప్రగతి భవనంలో విజయదశమి ఉత్సవం జరిగింది కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొని ఆయన ప్రసంగించారు 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని తెలిపారు హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు హిందుత్వం జీవన విధానం విశ్వశాంతికి ఆధారం ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు సామాజిక సమరసత కుటుంబ జీవన విలువలు స్వ ఆధారిత జీవనం పర్యావరణ పరిరక్షణ పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.

## గంజాయి సేవించే అంతర్ రాష్ట్ర ఇద్దరు నిందితుల అరెస్ట్ చేసిన మిర్యాలగూడ టూ టౌన్ పోలీససులు



మిర్యాలగూడ అక్టోబర్ 1:-( వార్త మిర్రర్)గంజాయి సేవిస్తున్న ఇద్దరు అంతరాష్ట్ర నిందితులను అరెస్టు చేసినట్లు టూ టౌన్ సీఐ సోమనరసయ్య తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏలూరులోని అగ్రహారంకు చెందిన దివాకరుని శ్రీనివాస పవన్ కుమార్, కనకాదండి హరిదత్త భరద్వాజ్ లు గంజాయి, మాదక ద్రవ్యాలకు అలవాటు పడి, వివిధ ప్రదేశాలలో గంజాయి ని కొనుక్కొని కలిసి త్రాగేవారని తెలిపారు. దివాకరుని శ్రీనివాస పవన్ కుమార్ ఇతను ఉక్రెయిన్ లో ఎంబిబిఎస్ చదివే క్రమంలోనే సిగరెట్లు, మద్యానికి, మత్తుమందులకు బానిసయ్యారని తెలిపారు. అదే క్రమంలో అతను ఇండియా కు వచ్చిన తరవాత కూడా తను పనిచేసే వివిధ ప్రదేశాలలో గంజాయిని సేవించేవాడన్నారు. ఇతను కొంత కాలం క్రితం మిర్యాలగూడ టౌన్ లో గల ఒక నర్సింగ్ హోమ్ లో డాక్టర్ గా కూడా పని చేశాడని, ప్రస్తుతం అతను మిర్యాలగూడ టౌన్ లోని డాక్టర్స్ కాలనీలో నివాసం ఉంటూ ఆన్ కాల్ మీద పని చేస్తున్నాడని తెలిపారు. వారం క్రితం అతని సొంత ఊరు ఏలూరుకు వెళ్ళి అక్కడ తిరుగుతున్న సమయంలో ఏలూరు పరిసర ప్రాంతాలలో ఒక గుర్తు తెలియని వ్యక్తి చిన్నచిన్న ప్యాకెట్లుగా గంజాయి అమ్ముతుండంతో అతని వద్ద సుమారు 250 గ్రాముల గంజాయిని రూ.2 వేలకు కొనుగోలు చేసి అందులో కొంత గంజాయిని త్రాగి, మిగిలిన గంజాయిని మిర్యాలగూడకు తీసుకొచ్చాడని తెలిపారు. అతను మిర్యాలగూడ పరిసర ప్రాంతాలలో కూడా కొందరి వద్ద గంజాయి కొనుగోలు చేశాడని, ఆ తర్వాత అతని స్నేహితుడు హరిదత్త భరద్వాజ్ కు ఫోన్ చేసి రమ్మనగా అతడు మిర్యాలగూడకు రావడంతో ఇద్దరు కలిసి మిర్యాలగూడ లోని బైపాస్ పక్కన నిర్మానుష్య ప్రదేశానికి వెళ్ళి అక్కడ గంజాయి తాగుదామని స్కూటిపై వెళ్తుండగా ఆర్టిసి బస్టాండ్ ఎదురుగా రోడ్ పై పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా పట్టుబడినట్టు తెలిపారు. వారి నుండి 110 గ్రాముల ఎండు గంజాయి, ఒక స్కూటి 2 సెల్ ఫోన్లను స్వాధీన పర్చుకొని, వీరిపై కేసు నమోదు చేసి స్థానిక జ్యూడిశియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. సమావేశంలో ఎస్ఐ బి.రాంబాబు ఏఎస్ఐ చంద్రయ్య పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నేడే విజయదశమి-విజయాలకు నాంది



**విజయదశమి- కురుక్షేత్ర యుద్ధంలో పాండవుల విజయం-**

**శమీ చెట్టు పూజ విశిష్టత**

**విజయదశమి ఎందుకు జరుపుకుంటాం? దాని వెనుక ఉన్న గాథ ఏమిటి?**

**(తిరుమల శంకర్)**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 1 విజయదశమి తెలుగు రాష్ట్రాలలో అతి పెద్ద పండుగ. ఉత్తర భారతంలో కూడా దుర్గా పూజ పేరుతో నవరాత్రులు ఘనంగా జరుగుతాయి. ఈ సందర్భంగా విజయదశమి ఎందుకు జరుపుకుంటాం? దాని వెనుక ఉన్న గాథ ఏమిటి అనే విషయాలను ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం.

విజయదశమి పండుగ వెనుక ఓ గాథ

అపరాజితా దేవి అవతరించిన రోజు విజయదశమి. అపరాజితా దేవి అంటే పరాజయమన్నది ఎరుగని దేవత. త్రిశక్తి స్వరూపమైన ఈ దేవిని పూజిస్తే పరాజయమన్నదే ఉండదు. అమ్మవారు మధు, కైటభులను రాక్షసులను సంహరించి ప్రజలకు సుఖఃశాంతులను అందించినది కూడా ఈ రోజే!

**విజయాలకు నాంది విజయదశమి**

విజయదశమి సర్వ విజయాలకు నాంది. ఈ రోజు ఏ పనిని ప్రారంభించినా విజయం తధ్యం. విజయదశమి రోజునే శ్రీరాముడు లోకకంటకుడైన రావణ సంహారం చేసాడు. అందుకే ఈ రోజు ప్రజలు శ్రీరాముని విజయానికి సంకేతంగా రావణ దహనం కూడా చేస్తారు.

**కురుక్షేత్ర యుద్ధంలో పాండవుల విజయం**

ఇక మహాభారతానికి వస్తే ధర్మరాజు శకునితో మాయా జూదంలో పరాజయం పాలైన తర్వాత పాండవులు పన్నెండేళ్లు అరణ్యవాసం, ఒక ఏడాది అజ్ఞాతవాసం చేయాల్సివచ్చింది. అప్పుడు పాండవులు అరణ్యవాసం ముగించుకొని అజ్ఞాతవాసం కోసం విరాటరాజు కొలువులోకి ప్రవేశించేముందు శమీ చెట్టుపై తమ ఆయుధాలను దాచి ఉంచారు. తిరిగి సంవత్సరం తరువాత పాండవులు తమ ఆయుధాలను జమ్మి చెట్టుపై నుండి తిరిగి తీసుకున్నదే ఈ విజయదశమి రోజునే! అందుకే పాండవులు కురుక్షేత్ర యుద్ధంలో విజయాన్ని సాధించారు.

**శమీ చెట్టు పూజ**

విజయదశమి పండుగ రోజు సాయంత్రం శమీ చెట్టును పూజించి ఆ చెట్టు ఆకులు ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకోవాలి. శమీ ఆకులు విజయానికి సంకేతం. అందుకే ఇలా చేయాలి. ఇక బహిరంగంగా జరిగే రావణ దహనాన్ని తిలకిస్తే మంచిది. ఈ రోజు పాలపిట్టను చూడడం కూడా శుభ సంకేతంగా భావిస్తారు.

**పండుగలు సంప్రదాయ చిహ్నాలు**

పండుగలు మన సంప్రదాయానికి ప్రతీకలు. పండుగ పది గండాలు పోగొడుతుంటారు. అందుకే మనకు ఉన్నంతలో పండుగ చేసుకోవాలి. మన పిల్లలకు మన పండుగల గొప్ప తనాన్ని తెలియజేయాలి. మన సాంప్రదాయ విలువలను మన భావితరాలకు భద్రంగా అందించాలి. మనమందరం కూడా విజయదశమి పండుగను ఆనందంగా జరుపు కుందాం. ఆ విజయదుర్గ అనుగ్రహంతో సకల విజయాలను పొందుదాం. శ్రీమాత్రేనమః(తిరుమల శంకర్ రాయికల్ ప్రతినిధి)

## నాగపూర్ లో దీక్ష భూమికి తరలి వెళ్ళిన లాలాపేట్ స్వేరోస్ నాయకులు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 1...మహారాష్ట్ర నాగపూర్ లోని దీక్ష భూమికి హైదరాబాద్ నగరానికి చెందిన పలువురు స్వేరోస్ నాయకులు ,అంబేద్కర్ వాదులు బుధవారం తరలి వెళ్లారు. అశోక విజయదశమిలి పురస్కరించుకొని 1956లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బౌద్ధం మతం స్వీకరించిన రోజు సందర్భంగా బుద్ధుని దర్శనం చేసుకోవడానికి తరలి వెళ్లినట్లు నాయకులు కుమార్ షాను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విట్టల్ రావు యాదగిరి పలువురు అంబేద్కర్ వాదులు ఉన్నారు.



## ఓయూలో గురు సంత్ గురు రవిదాస్ భక్తి ఉద్యమంపై సదస్సు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 1..... ఉస్మానియా ఆర్ట్స్ కాలేజ్ లో సంత్ గురు రవిదాస్ భక్తి ఉద్యమం పై నిర్వహించిన అవగాహన సదస్సు కు పలువురు వక్తలు హాజరై ప్రసంగించారు .సత్ గురు రవిదాస్ ధార్మిక సంఘటణ ప్రచారక్ ఆకేపోగు ప్రమోద్ మహారాజ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు, అతిధులుగా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, డా. ఆలంఖాన్ ఫలాకి, పారా ఎన్. వరప్రసాద్, నల్లబాబు, బుంగ శివకుమార్,కామ్రేడ్ విజ్జన్న,కొమ్మగళ్ళ వెంకటేష్ మల్కారీ అశోక్ బాబు హాజరై ప్రసంగించారు.

## తెలంగాణ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు...

### వల్లెపు మాధవరావు...



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : జాతీయ బిసి సంక్షేమ సంఘం శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు వల్లెపు మాధవరావు తెలంగాణ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ దుర్గామాత ఆశీస్సులతో సుఖ సంతోషాలతో సంతోషంగా ఉండాలని తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులు ఆశీర్వాదం ప్రతి ఒక్కరు పై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసాం

### సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్



మిర్యాలగూడ అక్టోబర్ 1:- (వార్త మిర్రర్) జడ్పిటీసీ, ఎంపీటీసీ, గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పక్కడ్బంది ఏర్పాట్లు చేస్తున్నామన్ని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ తెలిపారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టరేట్ ఛాంబర్ లో విలేకరులతో మాట్లాడుతూ ప్రతి మండలంలో మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ అమలు చేసేందుకు మండల వారీగా ఎంసీసీ టీంలను అధికారులతో ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. జడ్పిటీసీ, ఎంపీ టీసీ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే పార్టీలు, అభ్యర్థులపై నిఘా ఉంటుందన్నారు. చెక్ పోస్టుల వద్ద, వాహనాలు తనిఖీ ఫ్లైయింగ్ స్క్వాడ్ నిర్వహిస్తుందని రూ.50వేలకు మించి తీసుకు వెళితే ఆధారాలు చూపాలని లేకుంటే స్వాధీనం చేసుకుంటామని ఆయన తెలిపారు. మండల పరిధి కాకుండా పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇలాంటి రాజకీయ, ఎన్నికల సమావేశాలు నిర్వహించరాదనీ ఆయన తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో కూడ అభ్యర్థులపై ఇదే తరహాలో నిఘా ఉంటుందని ఆయన అన్నారు. ఎన్నికల నియమనిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయాన్నారు. ఎన్నికల్లో నియమావళిని ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. ఎన్నికల అధికారులకు మొదటి విడత శిక్షణ పూర్తి చేశామన్నారు. ఆయన వెంట కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్ ఎస్. సురేష్ కుమార్ లున్నారు.

## సూపర్ స్టార్ ఫ్యాన్స్‌కి డబుల్ ధమాకా..



సూపర్ స్టార్ రజినీకాంత్.. ఆయన వయస్సు పెరుగుతున్న కొద్దీ ఫాలోయింగ్ కూడా పెరుగుతూ వస్తుంది. ఇక డిసెంబర్ వచ్చిందంటే చాలు ఆయన అభిమానులు అప్డేట్స్ కోసం వేచి చూస్తుంటారు. ఆయన కూడా వారిని ఏ మాత్రం నిరాశపరచకుండా సూపర్ అప్డేట్స్ తో అలరిస్తుంటాడు. ఈ డిసెంబర్‌కి ఆయన సూపర్ డబుల్ అప్డేట్స్ తో ఫ్యాన్స్ ని ఉత్సాహపరచనున్నాడు. ఇంతకీ ఆ అప్డేట్స్ ఏంటంటే..ఇటీవల రిలీజైన 'వేట్టయాన్' మూవీ కాస్త నిరాశపరిచిన ఆయన సూపర్ టాలెంటెడ్ డైరెక్టర్స్ తో జతకట్టి స్ట్రాంగ్ లైనప్ తో కనిపిస్తున్నారు. ఫస్ట్ 'విక్రమ్' సినిమాతో దేశవ్యాప్తంగా సెన్సేషన్ క్రియేట్ చేసిన లోకేష్ కనగరాజ్ తో 'కూలి', తర్వాత ఆయన రీసెంట్ కెరీర్ లో బ్లాక్ బాస్టర్ హిట్ అందించిన 'జైలర్' సినిమా డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ 'జైలర్ 2' సినిమాలతో ముందుకు రానున్నాడు. ఇప్పటికే రిలీజైన 'కూలీ' సినిమా గ్లిమ్ప్స్‌కి సూపర్ రెస్పాన్స్ రాగ డిసెంబర్ 12న మరో వీడియో రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ఇక 'జైలర్ 2' సినిమాకి సంబంధించిన మరో అప్డేట్ ని కూడా బర్త్ డే రోజే రిలీజ్ చేయనున్నారు.కూలీ' సినిమాలో ఇప్పటికే ఈ సినిమాలో తెలుగు నుండి కింగ్ నాగార్జున, మలయాళం నుండి సౌబిన్ షాహిర్, కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్రతో పాటు తమిళ్ యంగ్ హీరో శివ కార్తికేయన్ తో పాటు 'అమీర్ ఖాన్' ఓ కీలక రోల్ లో నటించనున్నట్లు టాక్. కేవలం సినిమా క్యాస్ట్ ప్రకటించి నేషనల్ వైడ్‌గా బజ్ క్రియేట్ చేశారు మేకర్స్. సౌతిండియా నుండి అన్ని భాషల స్టార్లను క్యాస్ట్ చేసిన కనగరాజ్ సినిమాకి అనిరుధ్ సంగీతం అడిషనల్ ఎసెట్.

# అతని నిర్ణయం కరెక్టే..
# ఎవరూ విమర్శించకకండి



విక్రాంత్ మాస్సే కొంతకాలం నటనకు విరామం తీసుకుంటున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. '12ఫెయిల్'తో అందరినీ ఆకర్షించిన విక్రాంత్ మాస్సే కొంత కాలంపాటు కొత్త సినిమాలు చేయబోనంటూ విరామం ప్రకటించారు.విక్రాంత్ మాస్సే కొంతకాలం నటనకు విరామం తీసుకుంటున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. '12ఫెయిల్'తో అందరినీ ఆకర్షించిన విక్రాంత్ మాస్సే కొంత కాలంపాటు కొత్త సినిమాలు చేయబోనంటూ విరామం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు తన పూర్తి సమయాన్ని కేటాయించాల్సిన టైమ్ వచ్చిందని ఆయన అన్నారు. అందుకే కొత్త సినిమాలను అంగీకరించడం లేదన్నారు. మళ్లీ సరైన సమయం వచ్చేంత వరకు.. 2025లో విడుదల కానున్న సినిమానే తన చివరి చిత్రమని వెల్లడించారు. ప్రస్తుతం అతని నిర్ణయం గురించి ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది. కెరీర్ పీక్స్‌లో ఉండగా ఇదేం నిర్ణయం అని అభిమానులు పోస్ట్‌లు పెడుతున్నారు. తాజాగా దీనిపై బాలీవుడ్ దర్శకుడు సంజయ్ గుప్తా స్పందించారు. ఇలాంటి నిర్ణయం తీసుకోవాలంటే ధైర్యం కావాలన్నారు. గతంలో ఇలా విరామం ప్రకటించిన కొందరు నటులు, దర్శకులు తిరిగి కెరీర్‌ను ప్రారంభించి విజయాలు అందుకున్నారు అని గుర్తు చేశారు గుప్తా. సినిమా పరిశ్రమలో ఇలాంటి నిర్ణయాలు తీసుకోవాలంటే ఎంతో ఆలోచించాలి. ధైర్యం కావాలి. 2008లో దర్శకుడు హన్సల్ మెహతా విరామం తీసుకున్నారు. ముంబయిని విడిచిపెట్టారు. కుటుంబంతో సహా ఒక చిన్న గ్రామానికి వెళ్లారు. ఆ తర్వాత 2012లో 'షాహిద్' చిత్రంతో గొప్ప కమ్‌బ్యాక్ ఇచ్చారు. అది తన కెరీర్‌లో అత్యుత్తమంగా చిత్రంగా నిలిచింది. అప్పటి నుంచి ఎన్నో విజయాలు సొంతమయ్యాయి. వారి ప్రతిభపై వారికి నమ్మకం ఉన్నప్పుడే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటారు. ఒక విధంగా విక్రాంత్ ఇప్పుడు ఇదే బాటలో వెళ్తున్నాడు. పోటీ, అభద్రత, అసూయతో నిండిన సమయం నుంచి కొంత విరామం తీసుకోవాలనుకుంటున్నాడు. తండ్రిగా, భర్తగా, కుమారుడిగా ఆయన తనకున్న బాధ్యతలపై దృష్టి పెట్టాలనుకుంటున్నాడు. అందుకే అతడిని ఎవరూ విమర్శించకండి" అని పోస్ట్ పెట్టారు.

## రష్మిక కోసం 'దేవరకొండ'..
# 'ది గర్ల్ ఫ్రైండ్'



నేషనల్ క్రష్ రష్మిక మందన్న, రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ రిలేషన్‌షిప్ ఎప్పుడు హాట్ టాపిక్. అయితే ఆ వార్తలను పట్టించుకోకుండా వీరిద్దరూ చిల్ అవుతూ.. చాలా కూల్‌గా ఉంటారు. అయితే మరోసారి ఈ జంట ట్రెండింగ్ లోకి వచ్చేసింది. ఎందుకంటే..పుష్ప 2 తర్వాత రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'. నేషనల్ అవార్డు విన్నర్ రాహుల్ రవీంద్రన్ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తుండగా మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రష్మిక మందన్నా లీడ్ రోల్‌లో నటిస్తున్న వైవిధ్యమైన ప్రేమ కథా చిత్రమిది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. త్వరలోనే టీజర్ ని రిలీజ్ చేయనున్నారు. అయితే ఈ టీజర్ లో రష్మిక మందన్న పాత్రను, నేపథ్యాన్ని విజయ్ దేవరకొండ వాయిస్ ఓవర్ తో చెప్పిస్తున్నారట.మరోవైపు ఇటీవల ముంబైలో జరిగిన ఓ ఈవెంట్ లో విజయ్ మాట్లాడుతూ.. "నేను నా కో స్టార్ ఒకరితో డేటింగ్ లో ఉన్నాను. నా వయసు 35, నేను ఒంటరిగా ఉంటానని మీరు ఎలా భావించారు. రొమాంటిక్ రిలేషన్షిప్ లోకి వెళ్లేముందే నేను ఆ వ్యక్తులతో క్లోజ్ గా ఫ్రెండ్షిప్ చేస్తాను. నేను ప్రత్యేకించి డేట్‌లకు వెళ్ళాను, ఎవరితోనైతే చాలా కాలం నుండి ఫ్రెండ్షిప్ ఉంటాదో వాళ్ళతోనే బయటకెళ్తాను. నాకు షరతులు లేని ప్రేమ కావాలి. నాకు ప్రేమించడం తెలుసు, ప్రేమను తీసుకోవడం తెలుసు" అన్నారు. అయితే ఇప్పటికే రశ్మికకి, విజయ్ కి మధ్యలో మంచి స్నేహం ఉంది. దీపావళి కూడా కలిసి సెలబ్రేట్ చేసుకున్నారు. దీంతో విజయ్, రష్మికతో రిలేషన్షిప్‌లో ఉన్నట్లు ఫిక్స్ చేసేస్తున్నారు నెటిజన్లు.

## పుష్ప 3 కూడా ఉంది.. ఇదిగో ఆధారం




"పుష్ప చిత్రాలు ఇంత అద్భుతంగా రావడానికి బన్నీ మీదున్న ప్రేమే కారణం. మరో మూడేళ్లు సమయం ఇస్తే పుష్ప -3 కూడా తీస్తాను" అని సోమవారం జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ లో సుకుమార్ అన్నారు. అయితే పుష్ప 3 కూడా ఉంటుందనే విషయం చాన్నాళ్లుగా వైరల్ అవుతోంది. అది నిజం చేస్తూ, తాజాగా ఓ ఫొటో బయటకు వచ్చింది. ఈ సినిమాకు సౌండ్ ఇంజినీర్‌గా ఆస్కార్ అవార్డు విజేత రసూల్ పూకొట్టి పని చేశారు. ఆయన తన టీమ్‌తో కలిసి దిగిన ఫొటో వెనుక 'పుష్ప3' టైటిల్ ఉంది. అందులో 'పుష్ప3: ది ర్యాంపేజ్'అని ఉండటంతో పార్ట్-2 చివరిలో మూడో భాగానికి సంబంధించిన హింట్స్ ఇవ్వబోతున్నారని తెలుస్తోంది. అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన 'పుష్ప2: ది రూల్' ఈ నెల 5న ప్రేక్షకుల ముందుకు రానుంది.'పుష్ప3'కి సంబంధించిన కొన్ని ఆసక్తికర విషయాలు కొన్నాళ్ల కింద ట్రెండ్ అయ్యాయి. 'పార్ట్3' ఉంటుందని బెర్లిన్ ఫిల్మ్ ఫెస్టివల్ సందర్భంగా అల్లు అర్జున్ కూడా స్పష్టం చేశారు. అయితే, 'పుష్ప2' క్లైమాక్స్‌లో 'పార్ట్-3'కి లీడ్ ఇస్తూ కొన్ని సన్నివేశాలను చూపిస్తారట. 'పుష్ప3' కచ్చితంగా ఉంటుందని చిత్ర సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. అయితే, రెండో భాగం పూర్తయిన వెంటనే మాత్రం అది పట్టాలెక్కదని అంటున్నారు. రెండు, మూడేళ్ల తర్వాతే 'పార్ట్3'కి అవకాశం ఉందని చెబుతున్నారు.

## ముద్దుగుమ్మకు మరో లైఫ్ అండ్ డెత్ మ్యాటర్..!



సినిమా ఇండస్ట్రీలో హీరోలకు, హీరోయిన్స్‌కి ప్రతి సినిమా లైఫ్ అండ్ డెత్ మ్యాటర్ అనడంలో సందేహం లేదు. ముఖ్యంగా కెరీర్ ఆరంభంలో ప్రతి సినిమా విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలి, లేదంటే ఫ్లాప్ వచ్చి కెరీర్ మొత్తం నాశనం అయ్యే అవకాశాలు ఉంటాయి. అందుకే కెరీర్ ఆరంభంలో నటీనటుల ఎంపిక సరిగ్గా లేకుంటే మొత్తం కెరీర్ ఎఫెక్ట్ కావడం మనం చూస్తూ ఉన్నాం. కెరీర్ ఆరంభంలో రెండు మూడు వరుస హిట్స్ పడితే స్టార్‌డం దక్కించుకోవడం జరుగుతుంది. అదే కెరీర్ ఆరంభంలో ఫ్లాప్స్ పడితే కెరీర్‌లో ముందుకు సాగడమే కష్టం అవుతుంది. అందుకే బాలీవుడ్‌తో పాటు అన్ని భాషల ఇండస్ట్రీలోనూ హీరోయిన్స్ కెరీర్ పరంగా నిలదొక్కుకోవాలంటే మినిమం హిట్స్ పడాల్సిందే. కానీ జాన్వీ కపూర్ లక్కీగా పెద్ద హిట్స్ పడకున్నా తన అందంతో పాటు, తన బ్యాక్ గ్రౌండ్ కారణంగా ఇండస్ట్రీలో నెగ్గుకు వస్తున్న విషయం తెల్సిందే. శ్రీదేవి నటవారసురాలిగా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన జాన్వీ కపూర్‌కి మంచి ఆరంభం లభించింది. అయితే కమర్షియల్‌గా బిగ్ సక్సెస్‌లను దక్కించుకోవడంలో జాన్వీ కపూర్ విఫలం అయింది. అయినా కూడా సోషల్ మీడియాలో ఈమె అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా ఇండస్ట్రీలో ఎప్పటికప్పుడు గుర్తింపు దక్కించుకుంటూ వచ్చింది. జాన్వీ కపూర్ అందంతో ఆకట్టుకోవడంతో సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటూ ఉంది. ఆ మధ్య వచ్చిన పరమ్ సుందరి సినిమాతో జాన్వీ కపూర్ ఖచ్చితంగా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందని అంతా భావించారు. ఆమె కూడా పరమ్ సుందరి విషయంలో చాలా ఆసక్తిని పెంచుకుంది. కానీ నిరాశనే మిగిల్చిన విషయం తెల్సిందే. ఇప్పుడు ఈమె వరుణ్ ధావన్‌తో కలిసి 'సన్నీ సంస్కారికి తులసి కుమారి' సినిమాతో రాబోతున్న విషయం తెల్సిందే.ఈ సినిమాను దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అక్టోబర్ 2న విడుదల కాబోతున్న ఈ సినిమాతో జాన్వీ కపూర్ హిట్ కొట్టే అవకాశాలు ఉన్నాయని నమ్మకంగా ఉన్నారు. జాన్వీ కపూర్ ఈ సినిమాలో వరుణ్ ధావన్ తో కలిసి చేసిన రొమాన్స్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచే అవకాశాలు ఉన్నాయి అని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ సినిమాకు మంచి బజ్ క్రియేట్ అయింది. ఇప్పటికే ఈ సినిమాకు యూ/ఎ సర్టిఫికెట్ వచ్చింది. ధర్మ నేపథ్యంలో రూపొందిన ఈ రొమాంటిక్ కామెడీ సినిమాలో విభిన్నమైన ప్రేమ కథలు ఉండబోతున్నాయట. బ్రేకప్ లవ్ స్టోరీలతో పాటు, కొత్త ప్రేమలు ఎలా పుడుతాయి, ఆ సమయంలో భావోద్వేగాలు ఎలా ఉంటాయి అనేది సరదాగా చూపించే ప్రయత్నాన్ని దర్శకుడు చేశాడని మేకర్స్ చెబుతున్నారు.జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో ఇప్పటికే చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరుస్తూ వచ్చాయి. పరమ్ సుందరి మాదిరిగా ఈ సినిమా సన్నీ సంస్కారికి తులసి కుమారి సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిస్తే జాన్వీ కపూర్ కి హిందీలో ఆఫర్లు తగ్గే ప్రమాదం ఉందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అందుకే బాలీవుడ్‌లో జాన్వీ కపూర్‌కి ఈ సినిమా లైఫ్ అండ్ డెత్ మ్యాటర్ అన్నట్లుగా మారింది. కేవలం జాన్వీ కపూర్‌కి మాత్రమే కాకుండా వరుణ్ ధావన్ విషయంలోనూ ఇదే పరిస్థితి. ఆయన గత చిత్రాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచాయి. అందుకే ఈ సినిమా విషయమై ఆయన ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఉన్నారు. వీరిద్దరికీ ఈ సినిమా ఎంత ముఖ్యమో అనేది సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఆకట్టుకునే అందంతో పాటు నటనలో ప్రతిభ ఉన్న జాన్వీ కపూర్‌కి ఈ సినిమా, రామ్ చరణ్ తో చేస్తున్న పెద్ది సినిమా హిట్‌ను అందిస్తాయా అనేది చూడాలి.